



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 38 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట బుధవారం 15 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 38 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA WED 15 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

- విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- దేశానికి డేటా సెంటర్లు కొత్త రిఫైనరీల వంటివని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- సముద్రగర్భ కేబుల్ ద్వారా ఆసియా దేశాలతో విశాఖ అనుసంధానం
- వికసిత భారత్ లక్ష్య సాధనలో ఇదొక ముందడుగు అన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

వివరాలు 2లో..




## బ్యాంకుల తీరుపై మండిపడ్డ విజయ్ మాల్యా

- తాను తీసుకున్న రుణాలకు మించి బ్యాంకులు తన నుంచి రికవరీ చేశాయని ఆరోపణ
- ఆస్తుల రికవరీల వివరాలను బయటపెట్టడంలేదని ఆగ్రహం
- రూ.14 వేల కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర మంత్రి అంగీకరించారన్న మాల్యా



వివరాలు 2లో..

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'

## చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం


## విశాఖలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు

- రూ.88,628 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఏపీ ప్రభుత్వంతో ఢిల్లీలో అవగాహన ఒప్పందం
- 1.88 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అంచనా
- భారత్‌లోనే తొలి 'గూగుల్ ఏఐ హబ్' విశాఖలో ప్రారంభం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

- ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి... విశాఖ ఏఐ హబ్ పై గూగుల్ కీలక ప్రకటన
- అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రం

**పధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

- ప్రధాని మోదీ, మంత్రి లోకేశ్ కృషి తోనే ఇది సాధ్యమైందన్న సీఎం చంద్రబాబు
- ప్రతి కుటుంబానికి ఏఐని చేరువ చేయడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- మోదీ, చంద్రబాబు లాంటి దార్శనిక నేతల వల్లే ప్రాజెక్టు సాకారమైందన్న నిర్మలా సీతారామన్



వివరాలు 2లో..






## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు

### లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్



- పహల్గామ్ తరహా దాడికి ప్రయత్నించవచ్చన్న కటియార్
- భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని స్పష్టీకరణ
- పాకిస్థాన్ తన బుద్ధిని మార్చుకోవడం లేదన్న కటియార్

వివరాలు 2లో..

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు



- విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
- ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ
- జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్
- 27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన
- పెండింగ్‌లో ఉన్న డీఏలు, అపరిమిత వైద్య సదుపాయం అమలు చేయాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

### సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం..

## నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

- పరస్పరం ప్రత్యేక ఛార్జీ వసూలు చేస్తున్న ఇరుదేశాలు
- అమెరికా జెండాతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని వసూలు చేస్తామన్న చైనా
- చైనా నిర్మించిన నౌకలకు ప్రత్యేక మినహాయింపు ఉంటుందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమెరికా - చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా, ఇరుదేశాలు నౌకలపై పరస్పరం ప్రత్యేక ఫీజులను ప్రకటించాయి. అమెరికా యాజమాన్యంలోని నౌకలు, అమెరికా నిర్వహించే లేదా ఆ దేశపు జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని

వివరాలు 2లో..




## లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో వేగవంతమైన దర్యాప్తు
- రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు
- హైదరాబాద్, బెంగళూరులోని నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు
- కీలక నిందితుడి వాంగ్మూలం ఆధారంగా దాడులు చేపట్టిన అధికారులు
- ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్రంగా ఖండించిన వైసీపీ నేతలు



వివరాలు 2లో..





## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
- తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
- మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవం తమయ్యేలా

వివరాలు 2లో..

### సీఎం పదవిపై సిద్ధరామయ్య

## కీలక వ్యాఖ్యలు..

### కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు



- సీఎం పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య భిన్నాభిప్రాయాలు
- ఎమ్మెల్యేల మద్దతు లేనిదే ఎవరూ సీఎం కాలేరని స్పష్టం చేసిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఆశీస్సులు కూడా ముఖ్యమేనని వ్యాఖ్య
- నవంబర్‌లో నాయకత్వ మార్పు ప్రచారంపై ఊపందుకున్న చర్చ
- మంత్రులతో విందు భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని వెల్లడి

వివరాలు 2లో..



### ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల

## నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది

- హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- అయోధ్యలో కొత్తగా ఎన్ఎస్‌జీ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు అమిత్ షా ప్రకటన
- ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ అనుసరిస్తున్నాం
- ఉగ్రవాదుల వెన్ను విరిచిన ఆపరేషన్ సిందూర్, మహాదేవ్
- కమాండోల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు.

### ఆ ప్రాజెక్టు విషయంలో ఏపీ

## ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ లేఖ

- పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో లేఖ రాసిన తెలంగాణ
- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి
- టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు




వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

## బాలయ్యకు మంత్రి పదవి...?

తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరు అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణాల దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు. 2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టీడీపీ అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉన్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం.. నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

- మొదటి పేజీ తరువాయి

వసూలు చేయనున్నట్లు చైనా ప్రకటించింది. చైనాలో నిర్మించిన నౌకలకు మాత్రం ఈ ఛార్జీ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఇదివరకే అమెరికా కూడా చైనా నౌకలపై ప్రత్యేక ఫీజులను వసూలు చేస్తోంది.అమెరికా విధిస్తున్న అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై తమ వైఖరి స్థిరంగా ఉందని, అమెరికా ఈ తరహా యుద్ధం కోరుకుంటే తాము చివరి వరకు పోరాడుతామని పేర్కొంది. ఒకవేళ చర్చలు జరపదలిస్తే సిద్ధమైతే, అందుకు తమ తలుపులు తెరిచే ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు.

## సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు..

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తూ, సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అధిష్ఠానం అభిప్రాయం ఉంటే సరిపోదని, అత్యధిక ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరని ఆయన సోమవారం స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది.ఇటీవల ఓ ప్రాంతీయ చానల్‌తో మాట్లాడిన డీకే శివకుమార్, సీఎం ఎంపికలో అధిష్ఠానం అభిప్రాయం ఒక్కటే సరిపోతుందని, ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా సిద్ధరామయ్య బదులిస్తూ "ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు. మెజారిటీ మద్దతు తప్పనిసరి. అయితే, అధిష్ఠానం ఆశీస్సులు కూడా కచ్చితంగా ఉండాలి. రెండూ ముఖ్యమే" అని తేల్చిచెప్పారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ నాటికి రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో నాయకత్వ మార్పు జరగవచ్చని చెబుతూ, దీనిని కొందరు పార్టీ నేతలు 'నవంబర్ విప్లవం'గా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక ఎమ్మెల్యేల మద్దతు సిద్ధరామయ్యకే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోదని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల తన కేబినెట్ సహచరులతో కలిసి ఏర్పాటు చేసిన విందు భేటీకి రాజకీయ ప్రాధాన్యం లేదని సిద్ధరామయ్య కొట్టిపారేశారు. "ఆ విందు భోజనానికి, కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు ఎలాంటి సంబంధం లేదు. నేను తరచూ ఇలాంటి విందులు ఏర్పాటు చేస్తుంటాను. అదొక సాధారణ సమావేశం మాత్రమే" అని ఆయన వివరించారు.

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'..

ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం ఢిల్లీలో ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.88,628 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. 'గూగుల్ ఏఐ హబ్' పేరుతో ఏర్పాటయ్యే ఈ కేంద్రం, భారతదేశంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలవనుంది. అమెరికా వెలుపల గూగుల్ నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే తదితరులు పాల్గొన్నారు.

**లక్షల ఉద్యోగాలు.. రాష్ట్రానికి ఆదాయం**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028–2032 మధ్య కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరవచ్చని భావిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ డేటా సెంటర్ రాకతో విశాఖ నగరం పూర్తిస్థాయి 'ఏఐ సిటీ'గా రూపాంతరం చెందనుంది.గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలే ఈ ఒప్పందానికి పునాది వేశాయి. ఈ డేటా సెంటర్‌తో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్స్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా రాష్ట్రానికి పన్నుల రూపంలో కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

**విశాఖలో గూగుల్ డేటా సెంటర్.. ప్రధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివ ృద్ధిలో మరో కీలక మైలురాయి పడనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడం పట్ల సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి క ృషికి నిదర్శనమని వారు అభివరి?ంచారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టును విశాఖకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష?వ్, నిర్మలా సీతారామన్‌లకు ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ క ృషిని కూడా ఆయన అభినందించారు. తాను ఎప్పటినుంచో టెక్నాలజీతో అనుసంధానమై ఉన్నానని, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం నుంచి ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నానని గుర్తుచేశారు. "ప్రతి కుటుంబానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని చేరువ చేయడంతో పాటు, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటం ఒక గొప్ప పరిణామమని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేతల వల్లే ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆమె ప్రశంసించారు. "కేంద్రంలో, ఏపీలో ప్రగతిశీల విధానాలు, నిర?యాల్లో వేగం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటికే ఏపీలో అనేక సేవలు డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి, కాబట్టి ఈ డేటా సెంటర్‌కు ఏపీ సరైన ప్రదేశం" అని ఆమె అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ ఎంతో అవసరమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు. ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌పై తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి సేవలకు గూగుల్ మరింత సహకారం అందించాలని కోరారు.కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గూగుల్ నిర్ణయం దేశంలోని ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకువస్తుందన్నారు. "టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకం. కేంద్రం తీసుకొచ్చిన డేటా సెంటర్ పాలసీ వల్లే ఇలాంటివి సాధ్యమవుతున్నాయి" అని వివరించారు. ఈ డేటా సెంటర్‌తో పాటు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నగరం దక్షిణాసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో అనుసంధానమవుతుందని తెలిపారు. మయన్మార్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు గూగుల్ సహకరించాలని ఆయన కోరారు. ఏఐ వల్ల ఉద్యోగాలపై నెలకొన్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా టెక్ నిపుణులకు మరిన్ని అవకాశాలు వస్తాయని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. మొత్తంగా, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తోంది.

## బ్యాంకుల తీరుపై మండిపడ్డ విజయ్ మాల్యా

బ్యాంకుల నుంచి తీసుకున్న వేల కోట్ల రుణాలను తీర్చకుండా విదేశాలకు పారిపోయిన ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాజాగా భారతీయ బ్యాంకులపై తీవ్రంగా మండిపడ్డారు. బ్యాంకుల తీరు సరిగా లేదని, తన ఆస్తుల రికవరీకి సంబంధించిన వివరాలను దాస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాను తీసుకున్న రుణాల కన్నా ఎక్కువగా బ్యాంకులు రికవరీ చేశాయని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి కూడా ఈ విషయాన్ని అంగీకరించారని, తన ఆస్తుల రికవరీ ద్వారా బ్యాంకులు రూ.14,100 కోట్ల మేర సేకరించాయని చెప్పారన్నారు. దాదాపు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారని మాల్యా గుర్తుచేశారు. ఆస్తుల రికవరీ ద్వారా తన రుణానికి సంబంధించిన చెల్లింపులు పూర్తయినా బ్యాంకులు మాత్రం రికవరీ ప్రక్రియను ఆపలేదని ఆయన విమర్శించారు. రికవరీ చేసుకున్న సొమ్ముపై భారతీయ బ్యాంకులు పూర్తి వివరాలను వెల్లడించేవరకు తాను యూకేలో ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోనని విజయ్ మాల్యా స్పష్టం చేశారు. తన ఆస్తుల రికవరీకి సంబంధించిన ఖాతా వివరాలను అందించాలని విజయ్ మాల్యా పలుమార్లు కోర్టుల ద్వారా బ్యాంకులను అభ్యర్థించారు. ఈ విషయంపై మాల్యా తాజాగా మరోమారు కరా?టక హైకోర్టును ఆశ్రయించారు.

## ఆ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ లేఖ

- మొదటి పేజీ తరువాయి

విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం – బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

- మొదటి పేజీ తరువాయి

చూడాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెడుతోందని ఆమె ఆరోపించారు. ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా,

7500 మంది జూనియర్ లైన్‌మన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## లిక్కర్ స్కాంలో కీలక మలుపు

### ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, ఆఫీసులపై సిట్ దాడులు

ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. మంగళవారం ఉదయం హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులోని ఆయన నివాసాలు, కార్యాలయాలపై నాలుగు సిట్ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో మిథున్ రెడ్డిని అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019–2024) మద్యం విధానంలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని సిట్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డిని జూలైలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించగా, ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విచారణలో భాగంగా గతంలోనూ విచారించారు. సిట్ దాఖలు చేసిన 300 పేజీల చార్జ్‌షీట్‌లో మిథున్ రెడ్డిని నాలుగో నిందితుడిగా (ఏ–4) చేర్చారు.మరోవైపు, ఈ దాడులను వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని, చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, అంబటి రాంబాబు తదితరులు ఆరోపించారు. మిథున్ రెడ్డి తన ఆస్తులన్నింటినీ ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. తాము న్యాయస్థానాల్లో పోరాడి నిజం నిరూపిస్తామని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మిథున్ రెడ్డి ఇటీవల కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం, అమెరికా పర్యటనకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం వంటి పరిణామాల నడుమ ఈ సోదాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు

పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు. పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్ కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది.ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత భారత్ పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాద నిర్మూలనకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది.

## ఉగ్రవాదం నుంచి, వ్యవస్థీకృత నేరాల నుంచి భారత్ ను కాపాడే బలమైన కవచం ఇది

- మొదటి పేజీ తరువాయి

హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్మూలలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్ మహాదేవ్' వంటి ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా, రూ. 141 కోట్ల వ్యయంతో 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ప్రత్యేక శిక్షణా కేంద్రానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది కమాండోలకు అత్యాధునిక శిక్షణ అందించనుందని తెలిపారు. అలాగే, 2019 నుంచి సీఏపీఎఫ్ సిబ్బంది 6.50 కోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారని ఆయన కొనియాడారు.

# మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 14**

మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం నిర్వహించగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మైనంపూడి యాకూబ్, గౌరవాధ్యక్షులుగా బి. కనకదుర్గ,ఉపాధ్యక్షులుగా కే.అనిల్ కుమార్,ఎల్.వి.ఎన్ ఆర్.కే శశి కుమార్,పి.కల్పన, కే శివప్రసాద్ సంయుక్త కార్యదర్శిగా కేజీఎన్ సాయి సిహెచ్ చంద్రశేఖర్ జి మందులు కోశాధికారిగా బి. శివశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కె విశ్వనాథ్ కే శ్రీనివాస్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొనగా ఎన్నికల అధికారిక ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ యూనిట్ నుండి ఎం హరినాథ్ వ్యవహరించారు. నూతన కార్యవర్గానికి ఎన్నికైన వారిని తోటి ఉద్యోగులు అభినందించారు.




పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

## అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో జీఎస్టీ సదస్సు







**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 14**

జీఎస్టీ తగ్గింపుతో కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి, భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ రెవిన్యూ హాలులో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకుని భవన నిర్మాణ వ్యయం తగ్గించాయన్నారు. సిమెంటుపై పది శాతం, వెదురు ఫ్లోరింగుపై ఏడు శాతం, మార్బుల్స్, గ్రానైట్, ఇసుక, ఇటుకలపై ఏడు శాతం జీఎస్టీ తగ్గించిందని వివరించారు. తద్వారా ఉదాహరణకు ద్వితీయ శ్రేణి నగరాల్లో 1000 చదరపు అడుగుల ప్లాటు నిర్మాణం వ్యయం రూ.30లక్షలు అయితే, జిఎస్టి తగ్గింపు కారణంగా నిర్మాణదారుకు రూ.1,37,000లు ఖర్చు తగ్గుతుందన్నారు. నిర్మాణ రంగ ఖర్చులు తగ్గించి నూతన నిర్మాణాలకు ప్రోత్సాహం కల్పించిన కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వినియోగదారులకు తక్కువ ఖర్చుతో లాభం, భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి పెట్టుకునే అవకాశం లభిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక బంగారమై, కార్మికులకు వంద రోజులు కూడా పని దొరకలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భవన నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. తద్వారా కార్మికులకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి ద్వారా నిర్మాణ రంగానికి ఊతం లభించి, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలకు భవన నిర్మాణ వ్యయం తగ్గి మేలు కలుగుతుందని మంత్రి సుభాష్ తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జీఎస్టీని గణనీయంగా తగ్గిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రంగాల వారికి మేలు చేస్తోందన్నారు. నిర్మాణ రంగాన్ని విశేషంగా ప్రోత్సహించే ముఖ్యమంత్రి చంద్రబాబు భవన నిర్మాణ వ్యయం అదుపు చేసి ప్రజలు తమ ఆకాంక్షలు నెరవేర్చుకునే అవకాశం కల్పించారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కార్మికులకు విస్తృత ఉపాధి కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో వ్యాపార, వాణిజ్య దుకాణాలపై నామ ఫలకాలు తెలుగులో ఏర్పాటు చేయాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# ఫేస్ బుక్ వేదికగా హాని ట్రాప్‌కి పాల్పడుతున్న నిందితుడు



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**

ఆడవారి పేరు పై ఫేస్ బుక్ ఐడి లను క్రియేట్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న మాయగాడు. గుంటూరు ఎస్ వి ఎన్ కాలానికి చెందిన 68 ఏళ్ల వ్యక్తికి ఫేస్బుక్ ద్వారా ఫ్రెండు రిక్వెస్ట్ పంపి పరిచయం పెంచుకున్న మాయగాడు. కాల్ బాయ్ గా వర్క్ చేస్తారా అనీ బాధితుడికి మెసేజ్ చేసిన నిందితుడు. నా వయసు చాలా ఎక్కువని నాకు ఎప్పుడూ మెసేజ్ చెయ్యవద్దని చెప్పిన బాధితుడు. అప్పటికే కొంత అశ్లీల చాట్ చేసిన మాయగాడు ఆ చాట్ నీ ఆధారం చేసుకోని పాలు మార్లు పోలీసులమని చెప్పి బెదిరింపులు దిగిన వైనం. బెదిరింపులు తాళలేక బాధితుడు కోటి రూపాయల నగదును మాయగాడి అకౌంట్ లోకి బదిలీ. మోసపోయానని గ్రహించిన సదరు బాధితుడు పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు. ఫిర్యాదు అందుకున్న పట్టాభిపురం పోలీసులు... సాంకేతిక దర్యాప్తు ద్వారా నిందితుడు బాపట్ల జిల్లాకు చెందిన చోడ చైతన్య కృష్ణ పవన్ (27) గా గుర్తింపు. నిందితుడు యొక్క నేర చరిత్రను వివరించిన గుంటూరు జిల్లా ఎస్పీ జిందాల్. నిందితుడు విజయవాడలో డిప్లొమా పూర్తి చేశాడని ఆడవారి పేరు మీద ఫేస్బుక్ ఐడి క్రియేట్ చేసి హనీ ట్రాప్ కి పాల్పడుతున్నాడాన్న ఎస్పి. నిందితుడు పూర్వం హైదరాబాదు పరిసర ప్రాంతాల్లో ఇదే తరహా నేరాలకు తెగబడి జైలు జీవితం అనుభవించాడని గుంటూరులో వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా ఒక వ్యక్తి దగ్గర నుంచి కోటి రూపాయలు నగదును హనీ ట్రాప్ ద్వారా కాజేసాడని తెల్పిన ఎస్పీ. బెదిరింపులకు తెగబడి వచ్చిన డబ్బులతో ఆన్లైన్ బెట్టింగుల ఆడేవాడని... ఆ బెట్టింగ్లో ఇతను కోటి రూపాయలకు పైగానే నష్టపోయాడని ఎస్పీ వెల్లడించారు. సోషల్ మీడియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానిత వ్యక్తులకు మెసేజ్లు కానీ కాల్స్ గాని మాట్లాడవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తెనాలిలో దారుణం

## చెంచుపేటలో నడిరోడ్డుపై వ్యక్తి హత్య



తెనాలి, పెన్ పవర్ అక్టోబర్ 14 :

గుంటూరు జిల్లా తెనాలి నగరంలో నడిరోడ్డుపై జరిగిన దారుణ హత్య స్థానికులను షాక్‌కు గురి చేసింది. చెంచుపేట ప్రాంతంలోని కైలాష్ భవన్ రోడ్ వద్ద ఉన్న టిఫిన్ సెంటర్ సమీపంలో జ్యూటూరి బుజ్జి (50) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగుడు కొబ్బరికాయల కత్తితో నరికి చంపివేశాడు. సాక్షుల ప్రకారం, ఒక ముసుగు ధరించిన వ్యక్తి స్కూటీపై వచ్చి, బుజ్జిపై దాడి చేసి ఘటన స్థలంలోనే చంపివేసి పరారయ్యాడు. బిజీగా ఉండే రహదారిపై ఈ హత్య జరిగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆధారాల సేకరణలో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. మృతుడు గుంటూరు జిల్లా అమర్తలూరు మండలం, కోడితాడిపర్రు గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. చెంచుపేటలో కూతురు ఇంటికొచ్చి, టిఫిన్ చేసేందుకు బయటకు వెళ్లిన సమయంలోనే ఈ దాడి జరిగినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి, దుండగుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. హత్య వెనుక కారణం ఏమిటో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

# జాతీయ ప్రతిభ ఉపకార వేతనం కొరకు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 14**

జాతీయ ప్రతిభ ఉపకార వేతనం పొందాటానికి విద్యార్థులు కృషి చేయాలని కర్లపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. విజయశ్రీ అన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో చదువుకొనుచు జాతీయ ప్రతిభ ఉపకార వేతన పోటీ పరీక్షకు సిద్ధపడుతున్నఎనిమిదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందించారు. ఇవి మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు సహకారంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో హెచ్ఎం సమక్షంలో కర్లపాలెం మండలంలో అన్ని ఉన్నత పాఠశాలలకు అందించమైనది. ఈ కార్యక్రమానికి మండల యుటిఎఫ్ నాయకులు ఇనకొల్లు పోలీస్ రావు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ విద్యా దేశాభివృద్ధికి పునాది వంటిదని అటువంటి విద్యను విద్యార్థులు ఆసక్తితో చదవాలని ఎక్కువమంది ఉపకార వేతనం పొందటానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రైమరీ మోడల్ స్కూల్ హెచ్ఎం జి శ్రీనివాసరావు, బి రాజేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, రాజేష్ ఉదయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రామీణ ప్రాంత ప్రజలకు అందని వైద్యం

## విలేజ్ క్లినిక్ లకు అందుబాటులో లేని వైద్య అధికారుల పర్యవేక్షణ కరువు






**పెన్ పవర్ కారంపూడి అక్టోబర్ 14**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రతి గ్రామంలో విలేజి క్లినిక్ లను ఏర్పాటు చేసింది క్లినిక్ లో సిబ్బందిని కూడా ఏర్పాటు చేసిన ప్రజలకు వైద్యం సక్రమంగా అందటం లేదని విమర్శలు ఉన్నాయి కూటమి ప్రభుత్వం కూడా విలేజ్ క్లినిక్ లకు సరిపడా మందులను పంపిణీ చేసి గ్రామాలలోనే ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కారంపూడి ఒప్పిచర్ల నరమాలపాడు మిరియాల మేళ్ల వాగు గరికపాడు చక్రాయపాలెం అయ్యన్నపాలెం గ్రామాలలో విలేజ్ క్లినిక్లు ఉన్నాయి కారంపూడి పరిధిలో ఉన్న క్లినిక్ లకులు ఒప్పిచర్ల 2, గరికపాడు అక్కడే నివాసం ఉంటున్న మిగిలిన విలేజ్ క్లినిక్లలోలు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు ఉన్నాయి బొల్లాపల్లి మండలంలోని కొన్ని గ్రామాలు కారంపూడి వైద్యశాల పరిధిలో ఉండటంతో విలేజి క్లినిక్ లకు వెళ్ళటం లేదని ఆయా గ్రామాల నుండి విమర్శలున్నాయి. ఇటీవల వైద్య సిబ్బంది సమ్మెలో ఉండటం వేరే ప్రాథమిక వైద్యశాల నుండి వైద్యులను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నియమించారు సూపర్వైజర్ల పర్యవేక్షణ కరువవడంతో లు విలేజ్ క్లినిక్ లకు వెళ్లకుండా కారంపూడి ప్రాథమిక వైద్యశాలలో కాలక్షేపం చేస్తున్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి ప్రతిరోజు ఏదో ఒక సాకుతో క్లినిక్ లకు రావడంలేదని తెలుస్తుంది.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

## యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హై ఎస్ట్ ఇన్వెస్ట్ మెంట్స్ స్టేట్ గా నిలుస్తుంది

## - బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 14**



యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మరోవైపు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారు అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. 12 నెలలు పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి రూ.1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ గారి కృషి అభినందనీయమని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ ఐను సాధించడం ఇదే తొలిసారి అని తెలిపారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అన్నారు.ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుందని,గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామం అని అన్నారు. ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబన్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్ బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందని అన్నారు.ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ ను అంతర్జాతీయ నెట్వర్కుకు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుందని దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని అన్నారు. ఈ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలియజేశారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం అని అన్నారు.

# మహిళల కోసం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే"

## ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి...





**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**

నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా "మహిళా గ్రీవెన్స్ డే" నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రజల కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తుండగా, నేను నా నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ డే. కార్యక్రమాన్ని ప్రారంభించాను. ఎందుకంటే చాలా మంది మహిళలు తమ సమస్యలను అధికారుల ముందు చెప్పలేకపోతున్నారు. ఈ వేదిక ద్వారా వారు స్వేచ్ఛగా మాట్లాడి, వెంటనే పరిష్కారం పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రతి వారం సంబంధిత శాఖాధికారులను ఆహ్వానించి, ఫాస్ట్ ట్రాక్ పరిష్కార విధానంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. "ఇది కేవలం వినే కార్యక్రమం కాదు సమస్య పరిష్కారం జరిగే వరకు మహిళలతో పాటు నిలిచే వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. నియోజకవర్గ ప్రజల కోసం త్వరలో ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకొని వచ్చి, ఇంటి నుండే ప్రజా సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం, ఒక మహిళా ఎమ్మెల్యేగా నా నియోజకవర్గంలోని ప్రతి మహిళా సమస్యకు అండగా ఉంటాను" అని గళ్ళా మాధవి చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుమారు రూ.50 లక్షల విలువైన 250 రికవరీ మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన.. ఎస్పీ వకుల్ జిందాల్..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**

సెల్ ఫోన్లను రికవరీ చేసి, ఉచితంగా అందజేసి బాధితులకు అండగా నిలుస్తున్న గుంటూరు జిల్లా పోలీసులు. ఇప్పటి వరకు సుమారు 6 కోట్ల 82 లక్షల విలువైన 3414 మొబైల్ ఫోన్ల రికవరీ, అందజేత. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే అవి దుర్వినియోగం కాకుండా 1930 జాతీయ సైబర్ క్రైమ్ సహాయత నంబర్ కి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచన. ఆర్థిక లావాదేవీలు ఎక్కువగా సెల్ ఫోన్ నుండి చేస్తున్న ఈ రోజుల్లో సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పిలుపు. ఏవైనా అనుమానిత/ బెదిరింపు కాల్స్ వస్తే 1930 కి గాని, డయల్ 112 కి గాని, దగ్గరలోని పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని సూచన. జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు రికవరీ చేసిన సుమారు 50 లక్షల విలువైన 250 దొంగిలింపబడిన మరియు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అందించిన గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటుటారు.వాటిలో వ్యక్తిగత, బ్యాంకు, ఇతర గోప్యమైన వివరాలు ఉండవచ్చు.నేరస్తులు వాటిని దుర్వినియోగ పరచవచ్చు.ఈ క్రమంలో బాధితులు పోలీసు వారికి ఫిర్యాదులు చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా పోలీసు వారు పోయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని కనుగొని, ఎటువంటి రుసుము చెల్లించకుండానే బాధితులకు ఉచితంగా అందజేస్తున్నారు.బాధితులు ఎంతో



హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఎడల వెంటనే పోలీస్ హెల్ప్లైన్ నంబర్ 8688831574 లేదా సెయిర్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఈరోజుల్లో సెల్ ఫోన్లను ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ లేదా అధిక నగదు/ఉద్యోగం/వ్యాపారం వంటి వాటిని ఆశచూపుతూ , ప్రజల ఖాతాల నుండి నగదును దోచేస్తూ వారిని మోసం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు.కావున ఆ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి



ఉండి, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ కు భయపడకుండా ఆ ఫోన్ కాల్స్ ను వెంటనే బ్లాక్ చేసి మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని లేదా జాతీయ సైబర్ భద్రత టోల్ ఫ్రీ నెంబర్ 1930 అనే నెంబర్కు గాని ఈ సమాచారాన్ని ఇచ్చి క్షేమంగా ఉండాలని అవగాహన కల్పించినారు. సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిషార్ భాష , హెడ్ కానిస్టేబుల్ కిషోర్ , కానిస్టేబుళ్ళు శ్రీధర్ ,ఇమామ్ సాహెబ్, యాసిన్, అరుణ, మానస ను, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ , కానిస్టేబుల్ కరీముల్లా లను ఎస్పీ అభినందించినారు.

## పవన్ గోపికృష్ణకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 14**

జీఎస్టీ సేవింగ్ అంశంపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి కి అరుదైన అవకాశం పొందిన బొల్లాపల్లి విద్యార్థి చాతారాజుపల్లి పవన్ గోపికృష్ణను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు. బొల్లాపల్లికి చెందిన పవన్ గోపికృష్ణ పంగులూరు మండలం కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలోనే అద్భుత ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. జిఎస్టి సేవింగ్స్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో కావడం పర్చూరు నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. ఈనెల 16న గోపికృష్ణ శ్రీశైలంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసే అవకాశం రావడం అద్భుత ప్రతిభకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించము: ఎమ్మార్వో గీతా రాణి





**వేటపాలెం, పెన్ పవర్,అక్టోబర్ 14:**

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించబోమని ఎమ్మార్వో గీతా రాణి హెచ్చరించారు. వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామంలో మంగళవారం ఎమ్మార్వో ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన చర్యల్లో ప్రభుత్వ భూమిపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ,ప్రభుత్వ భూముల్లో ఎవరు అక్రమంగా కట్టడాలు నిర్మించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తొలగింపు కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, వీఆర్వో భాష, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం






**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధ్యక్షతన జిల్లా మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారి బి.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన గంజాయి హాట్స్పాట్ ప్రాంతాలపై పోలీసు నిఘా కొనసాగుతుందని, మాదక ద్రవ్యాల వ్యాపారం లేదా వినియోగంలో ఉన్న అనుమానితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణాల్లో ఖాళీగా ఉన్న భవనాలు, నిర్మాణం పూర్తి కాని భవనాలు మాదక ద్రవ్యాల కార్యకలాపాలకు వేదిక కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అయన చెప్పారు. మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం కింద పెద్ద మొత్తంలో గంజాయి సరఫరా లేదా అమ్మకానికి పాల్పడిన వారి ఆస్తులను ప్రభుత్వానికి స్వాధీనం చేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఈగిల్ క్లబ్బులు ఏర్పాటు తప్పనిసరిగా చేయాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారికి చికిత్స, పునరావాసం కోసం జిల్లా స్థాయిలో ఉన్న డీ-అడిక్షన్ కేంద్రాలకు అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవిని కోరారు. మాత జ్ఞానమ్మ డీ-అడిక్షన్ కేంద్రాన్ని మానసిక వైద్యుడు నెలకు రెండు సార్లు సందర్శించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని, విద్యార్థులు మరియు ప్రజల్లో మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల , పోలీసు అధికారి బి.కృష్ణారావు, సహాయ ఎక్సైజ్ అధికారి మణికంఠ, వైద్యాధికారి డాక్టర్ రవి, జిల్లా వైద్యసేవల అధికారి జి.పి.ఎస్ రాజు, మహిళా శిశు సంక్షేమ అధికారి ఉమాదేవి, పంచాయతీ రాజ్ అధికారి నాగేశ్వరరావు నాయక్, సామాజిక సంక్షేమ అధికారి గోపిరెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ సునీత, పోలీసులు శరత్ బాబు, ఈగిల్ సెల్ అధికారి శామ్యూల్ రాజీవ్ పాల్గొన్నారు.

## ఇంకొల్లు మండలంలో సాంబన్న ప్రత్యేక దృష్టి
## రూ.14.25 కోట్లతో సీసీ రోడ్లు,డ్రైన్ల అభివృద్ధికి నిధులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 14**



ఇంకొల్లు మండలం అభివృద్ధి పై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టిసారించారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సిసి రోడ్లు డ్రైన్ల అభివృద్ధికి మండల పరిధిలో మొత్తం రూ.14.25 కోట్ల వ్యయంతో 115 పనులకు నిధులు మంజూరు అయ్యాయి. తొలి విడతలో రూ.7.76కోట్లతో 32 పనులు చేపట్టగా అవిపూర్తయ్యాయి. రెండో విడతలో రూ.6.49 కోట్ల వ్యయంతో 83 పనులకు నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు త్వరలో ప్రారంభించాల్సి ఉంది. గ్రామాల వారిగా అభివృద్ధి పనుల వివరాలు ఇలా.... ఇంకొల్లు గ్రామంలో మొత్తం రూ.2.74 కోట్ల నిధులతో 27 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.1.36 కోట్ల రూపాయలకు గాను 9 పనులు పూర్తయ్యాయి. రెండో విడతలో రూ. 1.38 కోట్ల రూపాయలు 18 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి. ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. పూసపాడు గ్రామంలో మొత్తం రూ.1.26 కోట్ల రూపాయలతో 07 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.75 లక్షల రూపాయలకు గాను 3 పనులు పూర్తి అయ్యాయి. రెండో విడతలో రూ. 51.80 లక్షల రూపాయలు 4 వర్క్ లకు మంజూరు అయ్యాయి. ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. గంగవరం గ్రామంలో మొత్తం రూ.65.90 లక్షల నిధులతో 06 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.30 లక్షల రూపాయలతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో 5 వర్క్ లకు గాను రూ. 35.90 లక్షలు మంజూరు అయ్యాయి.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. నక్కలపాలెం గ్రామంలో మొత్తం రూ.58.50 లక్షల నిధులతో 07 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.20 లక్షల రూపాయలతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో రూ. 38.50 లక్షల రూపాయలు 6 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. కొణికి గ్రామంలో మొత్తం రూ.75 లక్షల నిధులతో 09 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.20 లక్షల రూపాయలతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో రూ.55 లక్షలు 8 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. ఇడుపులపాడు గ్రామంలో మొత్తం రూ.కోటి రూపాయలు నిధులతో 09 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.30 లక్షల రూపాయలతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో రూ.70 లక్షలు 8 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి..ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. వంకాయలపాడు గ్రామంలో మొత్తం రూ.57లక్షల నిధులతో 04 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.25 లక్షల రూపాయలతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో రూ.32 లక్షలు 3 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. పావులూరు గ్రామంలో మొత్తం రూ.1.05 కోట్ల నిధులతో 09 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.45 లక్షల రూపాయలతో 2 పనులు పూర్తి అయ్యాయి. రెండో విడతలో రూ.60 లక్షల రూపాయలు 7 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. భీమవరం గ్రామంలో మొత్తం రూ.72.50 లక్షల నిధులతో 6 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.30 లక్షల నిధులతో 1 పని పూర్తి అయ్యింది. రెండో విడతలో రూ.42.50 లక్షల రూపాయలు 5 వర్క్ లు నిర్మాణం చేపట్టాల్సి ఉంది.ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది. నాగండ్ల గ్రామంలో మొత్తం రూ.82.50 లక్షల నిధులతో 10 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.40 లక్షల రూపాయలతో 2 పనులు పూర్తి అయ్యాయి. రెండో విడతలో రూ.42.50 లక్షల రూపాయలు 8 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి. సూదివారిపాలెం గ్రామంలో మొత్తం రూ.84.90 లక్షల నిధులతో 9 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో మొదటి విడతలో రూ.45 లక్షల నిధులతో 2 పనులు పూర్తి అయ్యాయి. రెండో విడతలో రూ.39.90 లక్షల నిధులు 7 వర్క్ లకు గాను మంజూరు అయ్యాయి. దుద్దుకూరు గ్రామంలో మొత్తం రూ.2.80 కోట్ల నిధులతో 8 వర్క్ లు మంజూరు అయ్యాయి. ఇందులో రూ.50 లక్షల నిధులతో 2 పనులు పూర్తి అయ్యాయి. మరో రూ.2.30 కోట్లతో 6 వర్క్ లకు నిధులు మంజూరు అయ్యాయి. గొల్లపాలెం గ్రామంలో మొత్తం రూ.36 లక్షల నిధులతో 3 వర్క్ లు మంజూరు అయ్యాయి. హనుమాజీ పాలెం గ్రామంలో మొత్తం రూ.18 లక్షల నిధులతో 2 వర్క్ మంజూరు మంజూరయ్యాయి ఈ పనులు ప్రారంభించాల్సి ఉంది.

## జిజిహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్ రమణ యశస్వి పుట్టినరోజు వేడుకలు..వెలగలేటి గంగాధర్



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**

ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, జిజిహెచ్ సూపరింటెండెంట్, బిజినెస్ బై బ్రాహ్మిన్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ డాక్టర్ రమణ యశస్వి పుట్టినరోజు సందర్భంగా జి జి హెచ్ లోని వారి చాంబర్లో వారికి శాలువా కప్పి పూల బొకేతో ఘనంగా సత్కరించడం జరిగింది వారిని కలిసి సత్కరించిన వారిలో బిజినెస్ బై బ్రాహ్మణ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ కె శ్రీధర్ బాబు, సెక్రటరీ బి హేమంత్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, వీర కుమార్, బందా సాయి, సాయిరాం, చైతన్య, మాధవ్, ఫణి కుమార్, కోటేశ్వరరావు, రమణ, రమాదేవి తదితరులు కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి ఇలా ప్రజాసేవలో ఆయన చిరకాలం ఉండాలని కోరుకున్నారు.

## జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట - ఎమ్మెల్యే కాగిత






**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్14:**

జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట కలగనుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్టి 2.0పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిఎస్టి సంస్కరణల ద్వారా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు. సామాన్య, మధ్య;;తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రజలకు ఆర్థిక భారం తగ్గి;;దీపావళి పండుగను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించిందని అన్నారు. జిఎస్టి నాలుగు స్లాబ్ నుంచి రెండు స్లాబ్ లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతంస్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా;;పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి నాయుడు , ఎంపిడిఓ శైలజా కుమారి ఎమ్మార్వో రాజ్యలక్ష్మి , జనసేన పెడన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్టి, డీపీ ఎస్సి సెల్ రాష్ట్ర నాయకుడు గోపి నాగబాబు, టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు బేగ్, గూడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దాసరి ఉమా సాయిరాం, గూడూరు మాజీ సర్పంచి పోతన రామోజీరావు, కోళ్లపల్లి జగదీష్ రాయవరం గ్రామ జనసేన పార్టీ ప్రెసిడెంట్యర్రపోతు అయ్యప్ప, తరకటూరు నీటి సంఘం అధ్యక్షుడు నల్లపోతు మధు, బాసింశెట్టి విజయ్, బాదం వినోద్ సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన జిఎస్టి సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు....

**జీఎస్టీ సంస్కరణలతో వాణిజ్య రంగానికి కొత్త ఊపు.....**

**జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయలు ఆదా....**

**జిల్లా అగ్రి కల్చరల్ వాణిజ్య మార్కెటింగ్ అధికారి, ఎల్. నిత్యానందం....**

**మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 14**

మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రైతు బజార్ లో రైతులకు, ప్రజలకు జీఎస్టీ పై అవగాహన కల్పించేలా కరపత్రాలు పంపిణీ చేసి, జీఎస్టీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అగ్రికల్చరల్ వాణిజ్య మార్కెటింగ్ అధికారి, ఎల్. నిత్యానందం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లోని రైతు బజార్లో డివిజన్ సచివాలయ సిబ్బందితో స్థానిక నాయకులు పి. వి. ఫణి కుమార్ ఏర్పాటుచేసిన జిఎస్టి అవగాహన కార్యక్రమంలో జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా కరపత్రాలు పంపిణీ చేసి, ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వ్యాపార వాణిజ్య రంగాలకు కొత్త ఊపు వచ్చిందని, వినియోగదారులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. జిఎస్టి 2.0 తో ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో రైతులకు వ్యవసాయ డ్రోన్లు, పిచికారి యంత్రాలు, ఔషధాలు, వరి కోత యంత్రాలు, ట్రాక్టర్లు ఇలాంటి పరికరాలపై జీఎస్టీ తగ్గింపుతో భారీ ఊరట రైతులకు కలుగుతుంది అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ...... ఎన్నికల ముందు జిఎస్టి తగ్గిస్తామని ఎక్కడ హామీ ఇవ్వకపోయినా పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందన్నారు. ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయానికి మొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబు అని స్పష్టం చేశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు.




అయినా వెనక్కి తగ్గకుండా ప్రజలకు మేలు చేయాలనుకున్నారన్నారు. వ్యవసాయం, వైద్య రంగంలో జిఎస్టి తగ్గింపు వల్ల రైతులకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, హెల్త్ ఇన్సూరెన్స్ పై జిఎస్టి పూర్తిగా ఎత్తివేశారు అన్నారు. వ్యవసాయ రంగం నకు ఉపయోగించే పరికరాలు, కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర సరుకుల వస్తువుల ధరలు, దుస్తులు, చెప్పుల దగ్గర నుండి అన్ని రకాల వస్తువులపై జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజలకు ఎంతో లాభం చేకూరిందని 15 వేల రూపాయలు వరకు ప్రతి కుటుంబానికి ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ స్థానిక నాయకులు పి. వి. ఫణి కుమార్ తో పాటుగా డివిజన్ సచివాలయం సిబ్బంది, అశ్వధాటి రామాంజనేయులు, జె. ప్రత్యూష, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ, భాస్కర్ రావు, సూపర్డెంట్, శ్రీనివాస్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, ఎల్. బలి చక్రవర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసూన, 44 డివిజన్ స్థానిక నాయకులు మంచాల రాంబాబు, విన్నకోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి కూచిన షారోన్ రాజు మృతదేహాన్ని గుర్తించడం జరిగింది




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 14**

ఇటువంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా వాడరేవు తీరంలో భద్రతా చర్యలు మరింత పటిష్టం చేస్తాము సముద్రతీరాలకు వచ్చే యాత్రికులు పోలీస్ శాఖ హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి సముద్రతీరంలో ఈతకొట్టడం నిషేధం, కేవలం స్నానాలు మాత్రమే ఆచరించాలి. మద్యం సేవించి సముద్రతీరాలలో స్నానాలు ఆచరించరాదు. అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ బి.ఉమామేశ్వర్ కూచిన షారోన్ రాజు మృతదేహాన్ని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామ పరిధిలోని సముద్రతీరంలో మంగళవారం మధ్యాహ్నం పోలీస్ అధికారులు గుర్తించారని జిల్లా ఎస్పీ బి.ఉమామేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. చీరాల ప్రభుత్వ వైద్యశాలలో శవపంచనామా అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సముద్రతీరాలకు విహార యాత్రకు వచ్చే యాత్రికులు పోలీస్ శాఖ సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సూచించిన ప్రదేశాలలోనే సముద్రంలో స్నానాలు ఆచరించాలని తెలిపారు. సముద్రతీరంలో ఈతలు వెయ్యడం, మద్యం సేవించి సముద్రంలోకి దిగడం ప్రమాదకరం కనుక వాటిని నిషేధించడం జరిగిందన్నారు. మైకుల్లో పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూ ఉంటారని, కానీ కొందరు యువకులు వారి హెచ్చరికలను పెడచెవిన పెట్టి సముద్రంలో సరదాగా ఆడుకుంటూ లోతుకు వెళుతుంటారన్నారు. అటువంటి సమయంలో రాకాసి అలలు వచ్చినప్పుడు యువకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. సముద్రతీరంలో పోలీస్, మెరైన్, గజఈతగాళ్లతో పాటు డ్రోన్లతో నిఘాలు ఏర్పాటు చేసి పటిష్ఠమైన భద్రతా చర్యలు తీసుకున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ, సూచించిన ప్రదేశాలలో నిర్దిష్ట లోతులో సముద్రంలో స్నానాలు ఆచరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు లోనుకాకుండా సురక్షితంగా, ఆహ్లాదకరంగా సముద్రతీరంలో గడుపుతూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. గత ఆదివారం జరిగిన విషాదఘటన మరెప్పుడూ చోటు చేసుకోకుండా ఉండేందుకు భద్రతాపరమైన చర్యలను మరింత పటిష్ఠం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సముద్రతీరాలలో ఈతలు వెయ్యడం, మద్యం సేవించి సముద్రంలో దిగే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖ హెచ్చరికలను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించమని ఎస్పీ హెచ్చరించారు. గల్లంతైన యువకుల ఆచూకీ గుర్తించేందుకు సుమారు రెండు రోజుల పాటు నిర్విరామంగా కృషి చేసిన పోలీస్, ఫైర్, మెరైన్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఈపురుపాలెం కరకట్ట సీమౌత్ కొలతల వివరణ... ఆర్డిఓ గ్లోరీ




**చీరాల, పెన్ పవర్,అక్టోబర్ 14**

చీరాల మండలం ఈపురుపాలెం కరకట్ట సీమౌత్ కు సంబంధించి కొలతల కొరకు సోమవారం మండల సర్వే అధికారులు వచ్చారు. అయితే, అక్కడ మత్స్యకారులు సర్వే అధికారులతో వాగ్వాదానికి దిగి కొలతలను కొలవకుండా వారిని తిరిగి పంపించారు. తరువాత, మంగళవారం జిల్లా అధికారులు, బాపట్ల ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, మండల సర్వే అధికారులు మరియు ఇతర సిబ్బంది కలసి సీమౌతికి సంబంధించిన కొలతలను సక్రమంగా కొలిచారు. ఆ కొలతల ఆధారంగా చుట్టుపక్కల హద్దులను కూడా నిర్ధారించారు. కొలతలు కొలిచేటప్పుడు మత్స్యకారులు మాకు బాగా సహకరించారని బాపట్ల ఆర్డిఓ గ్లోరీ తెలిపారు. బాపట్ల ఆర్డీవో గ్లోరీ తెలిపినట్టు, కరకట్టకు సంబంధించిన కొలతలు మరియు హద్దులను సక్రమంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ తర్వాత, సీమౌత్ కు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన పరిశీలన తర్వాత తగిన నిర్ణయాలు తీసుకుంటారని ఆర్డీవో పేర్కొన్నారు.

## చిన్న వ్యాపారులకు అండగా పట్టణాభివృద్ధి దిశగా ముందడుగు

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

నరసరావుపేట పట్టణంలో స్ట్రీట్ వెండర్ కంటైనర్ షాపులకు స్థలాల పరిశీలన నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం మున్సిపల్ అధికారులు మరియు మెప్మా పీడీతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యాపార ప్రాంతాలు, బిజీ వీధులు, రహదారి పక్క ప్రాంతాలను పరిశీలించి 200 స్ట్రీట్ వెండర్ షాప్స్ కోసం కంటైనర్ షాపులకు అనువైన స్థలాలను గుర్తించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వ్యాపారులను ప్రోత్సహించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమని, వీరికి శాశ్వత వేదికలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని రహదారి రవాణాకు ఇబ్బంది కలగకుండా, ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా స్థలాల ఎంపిక జరగాలని అధికారులను ఆదేశించారు. అలాగే వీధి వ్యాపారులు సురక్షితంగా, శుభ్రంగా వ్యాపారం నిర్వహించేందుకు కంటైనర్ షాపులు ఆధునిక సదుపాయాలతో ఉండేలా చూడాలని సూచించారు. పట్టణ సౌందర్యం కాపాడుతూ జీవనోపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రఫీ, మెప్మా అధికారులు, పట్టణ ఇంజనీర్లు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం తయారీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో నకిలీ మద్యం తయారీ, విక్రయాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ మంగళవారం నాడు నిర్వహించబడింది. ఈ ర్యాలీని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక గుంటూరు రోడ్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రకాశ్‌నగర్‌లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు కొనసాగింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమ మద్యం తయారీదారులను కఠినంగా శిక్షించాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మద్యం తయారీ మరియు విక్రయాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, నకిలీ మద్యం మూలాలు పూర్తిగా నిర్మూలించేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగం సభ్యులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకుల తీరు దొంగే దొంగ అని అరిచినట్టుగా ఉంది: గాదె వెంకటేశ్వరరావు..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14.**



ఇటీవల రాష్ట్రంలో మద్యం విషయం బాగా తిరుగుతుందని, వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే మద్యం అమ్ముతుందని, ఒక కొత్త పాలసీని తీసుకొచ్చి నాసిరకం మద్యాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ అమ్మి ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారని అన్నారు. అలాగే సోమవారం రోజున ఉదయం వైసీపీ ఆధ్వర్యంలో నాసిరకం మద్యం ప్రభుత్వం అమ్ముతుందని నిరసన కార్యక్రమాలు చేసిన విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం చూసి నవ్వుకుందని అన్నారు. రాష్ట్ర ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని చూసి.దొంగలే దొంగ అని అరిచినట్టుగా ఉందని.భావించారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాళ్లకు నచ్చిన విధంగా మద్యం తయారుచేసి, రాష్ట్రంలో అమ్మారని, దాని ద్వారా వేలకోట్ల రూపాయలు సంపాదించారని ఎద్దేవ చేశారు. ఈ వేలకోట్ల రూపాయలు స్కాంకు సంబంధించిన ప్రతి ఒక్కరు అరెస్టు అవుతున్నారని, ఇప్పటికే కొంతమంది అరెస్ట్ అయ్యారని, ఇంకొంతమంది అరెస్ట్ అవ్వాల్సి ఉందని అన్నారు. ఒక స్కామ్ జరిగితే ఆ స్కాం మీద విచారణ జరపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని, దానిని కూడా వైసిపి నాయకులు కక్షపూరిత చర్యలను చెప్పటం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. సోమవారం ఉదయం వైసిపి నాయకులు చేసిన కార్యక్రమం బూడిదలో పోసిన పన్నీరుల మారిందని, నిన్న సాయంత్రం జనార్దన్ రావు ఇచ్చిన వాంగ్మూలంతో నివ్వెర పోవడం వారి వంతు అయిందని అన్నారు. ఆ వాంగ్మూలంలో చాలా స్పష్టంగా వైసీపీ నాయకుడు జోగి రమేష్ చేయమంటేనే తను చేసినట్లుగా జనార్దన్ రావు స్పష్టంగా చెప్పాడని, అది విని కూడా వైసిపి నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. జోగి రమేష్ అనే వ్యక్తి మాట్లాడుతూ జనార్దన్ రావు అనే వ్యక్తి తన ఇంటి దగ్గర వ్యక్తి అని, చిన్నతనం నుంచి పరిచయం ఉందని చెప్తూనే అతనికి నాకు సంబంధం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలాగే తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని, వంగవీటి రంగా అభిమానిని తన జోలికి వస్తే ఎవరు ఊరుకోరని చెప్పడం చూస్తేనే వారి అభద్రతాభావాన్ని సూచిస్తుందని అన్నారు. బీసీ కులానికి చెందిన వ్యక్తిని అని చెప్పుకునే ఈ జోగి రమేష్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో గానీ, మంత్రిగా ఉన్న సమయంలో గానీ ఏ ఒక్క బీసీ కులస్తుడికైనా ఉపయోగపడ్డాడా అని సూటిగా ప్రశ్నించారు. అలాగే వంగవీటి రంగా అభిమానులకు జోగి రమేష్ కి సంబంధం ఏంటని, ఏదో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి తనకు తాను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం మీద మాట్లాడుతూ చంద్రబాబు మరియు వారి కుటుంబం గురించి వృధా మాటలు మాట్లాడుతూ, చంద్రబాబు ఇ%ళి%ట్లో చిన్నపిల్లల దగ్గర నుంచి ఆడవాళ్ళ దాకా అందరి గురించి ప్రస్తావించటం వారికి తగదని హితవు పలికారు. అలాగే ఆయన మీద ఆయన కుమారుడు మీద కక్షపూరిత చర్యలు కూటమి ప్రభుత్వం చేస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఏ విధంగా ఆయన మరియు వారి కుమారుడు స్థలాల కబ్జా విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారని అన్నారు. అలాగే వైసిపి నాయకులు జోగి రమేష్ కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయాలనే దురుద్దేశంతోనే ఆయన సన్నిహితుడైన జనార్దన్ రావు చేత మద్యం తయారు చేయించి, వారే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి పట్టించి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ఒక కుటీల ప్రయత్నం చేశారని అన్నారు. అది చివరికి వారి మెడకే చుట్టుకుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు, అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో చేస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అవి చూసి ఓర్చుకోలేని వైసీపీ నాయకులు వారికి తెలిసిన పద్ధతిలో ఇలాంటి చర్యలు చేపడుతున్నారని అన్నారు. అలాగే మాజీ మంత్రివర్యులు రోజా గారు కూడా లేనిపోని ఆరోపణలు చేసి తాను కూడా రాజకీయాల్లో ఉన్నానని, తన అస్తిత్వం పోకుండా పవన్ కళ్యాణ్ మీద మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు మారి, ప్రభుత్వాన్ని నడిపే విషయంలో సహకరించాలని కోరారు. లేదంటే రాష్ట్ర ప్రజలందరూ గత ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఇంకా దారుణంగా తీర్పిస్తారని హితవు పలికారు. అలాగే రాష్ట్ర ప్రజలందరూ జనసేన పార్టీ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, జనసేన నాయకులు పాపాబత్తిన లింగేశ్వర రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు అనధికార హోల్సేల్ కూరగాయల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులు.. కమిషనర్ పులి శ్రీనివాసులు..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**



అనుమతి లేని అన్నపూర్ణ కాంప్లెక్స్ లోని వ్యాపారులు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, లేకుంటే కోర్ట్ ఉత్తర్వుల మేరకు బుధవారం జిఎంసి అధికారులు సీజ్ చేస్తారని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గుంటూరు నగరపాలక సంస్థ కొల్లి శారదా హోల్సేల్ మార్కెట్ లో మాత్రమే రైతులు తమ కూరగాయలను విక్రయించుకోవడానికి అనుమతులు ఉన్నాయని, అనుమతులు లేకుండా జాతీయ రహదారి సర్వీస్ రహదారిలో, నిర్దేశిత అనుమతులు లేని అన్నపూర్ణ కాంప్లెక్స్ లో వ్యాపారాలు చట్టవ్యతిరేకమని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరపాలక సంస్థ కొల్లి శారద మార్కెట్ లో లీజు గడువు ముగిసిన 81 షాపులకు 3 రోజుల పాటు పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించి, గతంలో షుమారు రూ.81 లక్షల ఆదాయం వచ్చే షాప్ లకు రూ.6 కోట్లు ఏడాదికి జిఎంసికి ఆదాయం వచ్చేలా నిర్వహించామన్నారు. సదరు వేలంలో కొత్తవారితో పాటు అప్పటివరకు వ్యాపారం చేసుకున్నవారు కూడా పాల్గొన్నారని తెలిపారు. కాని మార్కెట్ లోని వ్యాపారులు కొందరు ప్రస్తుతం షాప్ లు పొందిన వారి వ్యాపారాన్ని దెబ్బతీసేలా కొందరి ప్రోద్బలంతో అనధికారికంగా జాతీయ రహదారి వెంబడి, షుమారు రూ.3 కోట్లకు పైగా ఖాళీ స్థల పన్ను బకాయి పెండింగ్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని, నివాస అనుమతులు ఉన్న అన్నపూర్ణ కాంప్లెక్స్ లో వ్యాపారాలు చేస్తున్నారన్నారు. వారితో నేరుగా తామే మాట్లాడి, అనధికార వ్యాపారం సరికాదని, రైతులలను గందరగోళ పరిచేలా వ్యవహరించవద్దని, చట్టప్రకారం అనుమతుల కోసం దరఖాస్తు చేయాలని సూచించామన్నారు. అన్నపూర్ణ కాంప్లెక్స్ నిర్వహకులకు ఇప్పటికే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేశామని, వారు హైకోర్ట్ లో కేసు దాఖలు చేయగా కోర్ట్ ఈ నెల 10వ తేదీలోపు కాంప్లెక్స్ ని ఖాళీ చేయాలని ఉత్తర్వులు జారీ చేయగా, సదరు కాంప్లెక్స్ నిర్వాహకులు మరి కొంత కాలం గడువు కోరగా కోర్ట్ అనుమతి ఇవ్వలేమని, తక్షణం ఖాళీ చేయాల్సిందేనని స్పష్టం చెసిందన్నారు. కోర్ట్ ఉత్తర్వుల మేరకు బుధవారం అన్నపూర్ణ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాప్ లను సీజ్ చేస్తున్నామని తెలిపారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్ నిషేధంపై ఆకస్మిక దాడులు

**- రూ.9,700 జరిమానా విధింపు**

**మున్సిపల్ కమిషనర్ యం. జస్వంత్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి పర్యవేక్షణలో**



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

నరసరావుపేట పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు పురపాలక అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో జరిగిన ఈ తనిఖీల్లో ప్లాస్టిక్ ఎవేర్నెస్ ప్రోగ్రాం కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు పట్టణంలోని బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, పూల దుకాణాలు, తోపుడు బండ్ల వ్యాపారులు వద్ద తనిఖీలు చేసి, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ క్యారీబ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దుకాణదారులపై మొత్తం రూ. 9,700/- జరిమానా విధించి, ఆ మొత్తాన్ని మున్సిపల్ ఖజానాకు జమ చేశారు. అదేవిధంగా టీ షాపుల వద్ద మరియు మెయిన్ రోడ్లపై చెత్తను డస్ట్ బిన్నుల్లో కాకుండా రోడ్లపై వేసిన వారిని గుర్తించిన అధికారులు, వారిపైనా కూడా జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో మొత్తం 25 కిలోల నిషేధిత ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి, వాటిని గుంటూరు జిందాల్ ప్లాంట్‌కు తరలించామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యం. జస్వంతరావు మాట్లాడుతూ, ప్రతిరోజూ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆకస్మికంగా ప్లాస్టిక్ రైడింగ్ జరుగుతుంది. ఇప్పటికే వ్యాపారులు, వినియోగదారులకు మైక్ ప్రకటనల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. అయినప్పటికీ, కొంతమంది వ్యాపారులు నిషేధాన్ని పట్టించుకోకపోవడంతో కఠిన చర్యలు తీసుకోవలసి వస్తోందన్నారు. అలాగే ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ %--% ప్రజలు ఇళ్ల నుంచి బయలుదేరే సమయంలో ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులు, వస్త్ర సంచులు, టిఫిన్ బాక్సులు వంటి పర్యావరణహిత వస్తువులను వాడాలి. వ్యాపారులు కూడా తమ వద్దకు వచ్చే వినియోగదారులను ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా ప్రోత్సహించాలి అని కోరారు. ప్లాస్టిక్ నిషేధంలో పట్టణ ప్రజలందరూ సహకరించి స్వచ్ఛ నరసరావుపేట %--% సాధనలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి, పర్యావరణ కార్యదర్శులు, శానిటరీ మేస్త్రీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో రజత పతకం సాధించిన ఏఎంజీ విద్యార్థిని ధనుజా



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 14**

చిలకలూరిపేట : రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు రాజమహేంద్రవరంలోని ఎస్.కె.వి.టి హైస్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలలో ఏఎంజీ హైస్కూల్ విద్యార్థిని బి. ధనుజా రాణించింది. 70-75 కేజీల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ధనుజా విజయంపై ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కాంతి మహంతి, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్‌కుమార్, ఏఎంజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. కృపాదానం, పీఈటీలు రాజు, రాజేష్ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు.

## సామాన్యులకు ఇంటి నిర్మాణం సులభమయ్యే అవకాశాము.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 14**

నిర్మాణ రంగ వస్తువులపై జిఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్యులకు ఇంటి నిర్మాణం సులభమయ్యే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బిల్డింగ్ డెవలపర్స్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్" అంశంపై క్రెడాయ్, నరేడ్కో, బిఏఐ సభ్యులు, బిల్డర్లు, డెవలపర్లు, కాంట్రాక్టర్లు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్లు (సిమెంట్, పెయింట్స్, ఇంటీరిర్, ఎక్స్టీరియర్), హార్డ్‌వేర్ షాపుల ఎగ్జిబిషన్ స్థానిక ఏసి కాలేజి సెమినార్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఎగ్జిబిషన్ లోని స్టాల్ లో జిఎస్టీ తగ్గింపు కు పూర్వం, ప్రస్తుతం ఎంత ధరలు ఉన్నదీ తెలుసుకొని, ప్రతి ఒక్కరూ తగ్గింపు ధరలతోనే విక్రయించాలని తెలియచేస్తూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు ఆర్ధిక వెసులుబాటుని కల్పించిందన్నారు. ప్రధానంగా నిర్మాణ రంగ వస్తువులపై జిఎస్టీ తగ్గింపు ద్వారా సాదారణ ప్రజలు ఇళ్లు నిర్మించుకోవాడానికి వీలు కల్గుతుందన్నారు. అలాగే ప్రస్తుతం నిర్మాణం చేసే అపార్ట్మెంట్లలో కూడా ఫ్లాట్ లు గతం కన్నా తగ్గింపుతో ఉండే అవకాశం ఉందన్నారు. ప్రతి సంస్థ తగ్గింపు ధరలతో కూడిన బోర్డ్ లను కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిఎంసి ఆధ్వర్యంలో నగరంలో విస్తృతంగా జిఎస్టీ తగ్గింపు పై ఈ నెల 19 వరకు ప్రచారం చేస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్ లో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రత్యేక అధికారి చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, డిసిపి సూరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

సుప్రీం న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయి పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్‌ను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ, పల్నాడు జిల్లా కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం దళిత సమాజంపై దాడి చేసినట్టేనని, ఇది అత్యంత అనాగరిక చర్య అని ఖండించారు. బి. ఆర్. గవాయి దళిత వర్గానికి చెందినవారు కాబట్టి ఆయన ఉన్నత స్థానాన్ని సహించలేక ఆదిపత్య వర్గాలు దాడికి పాల్పడ్డాయని పేర్కొన్నారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈనెల పదిహేడు తేదీన అన్ని మండల కేంద్రాల్లో మండల కార్యాలయాల ముట్టడిలు, ఇరవై మూడు తేదీన అమరావతిలో భారీ నిరసన ప్రదర్శన, అలాగే ఇతర రాష్ట్రాల్లో చేపట్టే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన ఈ ఆందోళనలో పల్నాడు జిల్లా ఇంచార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రుద్ర పోగు సురేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు అద్దంకి బాబు మాదిగ, జాతీయ ఉపాధ్యక్షుడు దాసరి నాగయ్య మాదిగ, జిల్లా ప్రతినిధి కొడవటి అశోక్ మాదిగ, మహిళా నాయకురాలు సుశీల మాదిగ, నాయకులు మల్లవరపు బాబు మాదిగ, సంద్రపాటి బాబు మాదిగ, చిరుగూరి నాగరాజు మాదిగ, కనుమూరి కోటేశ్వరరావు మాదిగ, పుట్టయ్య మాదిగ, జాన్ వెస్లీ, ఇతరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ చేసిన ఇన్ఛార్జి డిఎస్పీ హనుమంతరావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 14 :**

చిలకలూరిపేట: నరసరావుపేట ఇన్ఛార్జి డిఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు సోమవారం నాడు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డిఎస్పీ కి పట్టణ సిఐ పి. రమేష్ , ఎస్సైలు షేక్. రహమతుల్లా, పి. హాజరతయ్యలు ఘన స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డిఎస్పీ హనుమంతరావు పోలీస్ స్టేషన్ పరిసరాలను, కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ మరియు స్టేషన్ పరిసరాల పరిశుభ్రత పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం, డిఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి వారు నిర్వర్తించాల్సిన విధులలో మరింత మెరుగైన పనితీరు కనబరచడానికి అవసరమైన తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్**




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై అనేకసార్లు చర్చించినా ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే నవంబర్ 3వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, నాయకులు ఎస్కే చిన్న జాను, సైదా, రొడ్డా అంజిరెడ్డి, బోధల డేవిడ్, విజయ్, రాంబాబు, వినయ్, పేతురు ఏసు, శివ ఏసు తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లపై రాళ్లు విసిరిన ముగ్గురు యువకుల అరెస్ట్





**చీరాల, పెన్ పవర్ ,అక్టోబర్ 12**

చీరాల రైల్వే స్టేషన్ పరిధిలోని కారంచేడు గేట్ సమీపంలో గూడ్స్ మరియు ఎక్స్‌ప్రెస్ రైళ్లపై రాళ్లు విసిరి అద్దాలు పగులగొట్టిన ఘటన కలకలం రేపింది. ఈ సంఘటన అక్టోబర్ 12వ తేదీ రాత్రి సుమారు 7:37 గంటలకు చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే జీఆర్‌పీ మరియు ఆర్‌పీఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని ప్రజలను ప్రశ్నించడంతో పాటు సమీప సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించడం ద్వారా నిందితుల ఆనవాళ్లు సేకరించారు. పై అధికారుల ఆదేశాల మేరకు గాలింపు చర్యలు ముమ్మరం చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నారు.

**అరెస్టయిన వారు:**

రావురి మణికంఠ సాయి (22) – పేరాల. జగతా సాయి వంశీ (24) – హరిప్రసాద్ నగర్, చీరాల. మానుపాటి శ్రీను (24) – హరిప్రసాద్ నగర్, చీరాల రైళ్లపై రాళ్లు విసరడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై రైల్వే చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.చంద్రశేఖర్, జీఆర్‌పీ ఎస్.ఐ. కొండయ్య, ఆర్‌పీఎఫ్ ఎస్.ఐ. ఎం.కె.రెడ్డి, ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ కె.రమేశ్‌బాబు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్‌పీఎఫ్ – జీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెడన మున్సిపాలిటీలో ప్రభుత్వ మంజూరు చేసిన లేఔట్లలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.





**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్) అక్టోబర్ 14**

మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ పెడన మున్సిపాలిటీ పరిధిలోని పైడమ్మ లేఅవుటు, 4 వార్డు, 5 వ వార్డు పల్లోటి లేఔట్ లను సందర్శించి నిర్మించిన గృహాలతో పాటు, నిర్మాణంలో ఉన్న గృహాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.వారికి ప్రభుత్వం నుండి ఇళ్ల నిర్మాణం బిల్లుల పైకం చెల్లింపులు జరిగాయా లేదా విచారించారు. తొలుత జిల్లా కలెక్టర్ పైడమ్మ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణం పనులను, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ ఏఈ మాధవి జిల్లా కలెక్టర్కు వివరిస్తూ లేఅవుట్లో 888 ఇళ్ల ప్లాట్లు ఉండగా 614 ఇల్లు పూర్తయ్యాయని, 274 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో అద్దెలు అప్పుల బాధ భరించలేక కొత్త లేఔట్ లోకి వచ్చామన్నారు. లేఔట్ లో సరైన రహదారి గాని, మురికి కాలువలు గాని లేవని, వాడకం నీరు, తాగునీరు సౌకర్యం లేదని దోమలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చర్మవ్యాధులు వస్తున్నాయని ఆవేదనతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. కొందరు ఇల్లు కట్టుకున్న సరైన వసతులు లేకపోవడంతో లేఔట్ లోకి రాలేకపోతున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తాగునీటి కోసం వెంటనే కులాయిలను ఏర్పాటు చేయాలని, మిగిలిన వసతులు కూడా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పెడన మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో ఏ నాగేశ్వరరావు తో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాదగా అతను గతంలో తాను పెంకుటింటిలో ఉండేవాడినని తన సొంత స్థలంలో ప్రభుత్వ అనుమతితో ఇల్లు కట్టుకున్నానని తనకు ఇంకా ప్రభుత్వం నుండి ఇంటి బిల్లు మంజూరు కాలేదని చెప్పడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి స్థానిక అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పిఎఫ్ఎంఎస్ లో పెండింగ్లో ఉన్న అతని బిల్లును చెల్లించే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ఐదవ వార్డులో ఎండి అబ్దుల్ కరీం బాజీ మున్నీసా వారి సొంత స్థలంలో కట్టుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారితో ముఖాముఖి మాట్లాడారు ప్రభుత్వము నుండి బిల్లు పైకం అందిందని, ఇల్లు కట్టుకోవడానికి సహకరించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీలోని పల్లోటి లేఔట్ ను సందర్శించి అక్కడి గృహాలను పరిశీలించారు. గృహ నిర్మాణ సంస్థ ఏఈ మాధవి జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ లేఔట్ లో 660 గృహాలు మంజూరు కాగా 395 గృహాలు పూర్తయ్యాయని 265 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. అక్కడే లబ్ధిదారులతోజిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో పెడన టౌన్ లో అద్దె ఇంట్లో ఉండేవారమని, లే ఓటు వచ్చేందుకు సరైన వీధిదీపాలు లేవని, తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనాలు జరుగుతున్నాయని, దారిలో వస్తుంటే చీకటిగా ఉండటంతో మెడలో చైన్లు లాకెలుతూ దోపిడీ జరుగుతోందని, వర్షం నీరు నిలిచి, రహదారులు సరిగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగిత లక్ష్మి అనే మహిళ తనకు గతంలో ఇల్లు మంజూరైనప్పుడు వీలు కుదరక ఇల్లు కట్టుకోలేదని ఇప్పుడు కట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నానని తనకు అనుమతి మంజూరు చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం ఈ ఏడాది మార్చితో ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే సంవత్సరం మార్చి వరకు గడువు తీసుకుందన్నారు. లబ్ధిదారులందరూ వారి ఇళ్లను తప్పనిసరిగా సత్వరమే వచ్చే మార్చిలోగా పూర్తి చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో వారికి ఎలాంటి ప్రయోజనాలు రావనీ స్పష్టం చేశారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, పెడన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తహసిల్దారు అనిల్ కుమార్, గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ బుచ్చి బాబు, ఏఈ మాధవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వెలుగుచూసిన కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్ : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 14 :**

చిలకలూరిపేట: పాపాలు, నేరాలు చేయడం పక్కవారిపై నిందలేయడం జగన్‌కు జన్మతహా వచ్చిన నైపుణ్యం. అధికారంలో ఉన్నంతకాలం విషపూరిత మద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మించిన జగన్.. డబ్బు పిచ్చితో చివరకు పేదల ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడలేదు. హానికారక మద్యంతో 30వేల మందిని బలితీసుకున్న కసాయి జగన్. కల్తీమద్యం.. నాటుసారా అమ్మి అమయాకుల్ని చంపేసినవారిని తనపార్టీలో కొనసాగించడమేగాక, వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించిన నీతిమాలిన చరిత్ర జగన్ దే. వైసీపీ హాయాంలో మల్లాది విష్ణు బార్ లో కల్తీమద్యానికి 6 గురు చనిపోయారు. సదరు నాయకుడిని జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు కల్తీమద్యంతో కావలిలో 5 గురిని బలితీసుకున్నా వందలమందిని అనారోగ్యానికి గురిచేసినా జగన్ వారిని పల్లెత్తు మాట అనలేదు. తన పాలనలోనే జంగారెడ్డిగూడెంలో కల్తీసారాకు 27 మంది బలైతే, అవన్నీ సహజమరణాలని అసెంబ్లీలో కట్టుకథలు చెప్పిన కల్తీమనిషి జగన్. అక్రమార్జనే ధ్యేయంగా జగన్ మద్యం ధరలు పెంచడంతో అలవాటు మానలేక శానిటైజర్ తాగి 47 మంది పేదలు చనిపోతే, జగన్ కరెన్సీ మత్తులో కిమ్మనలేదు. అలాంటి వ్యక్తి నేడు కూటమిప్రభుత్వం కల్తీ మద్యం అమ్ముతోందని నిందలేయడం తన కుట్ర రాజకీయాల్లోభాగమే. ఈ వ్యవహారంలో ఏ1 గా ఉన్న జనార్ధనరావు విచారణలో వెల్లడించిన వివరాలే అందుకు నిదర్శనం. దొంగ ప్రమాణాలు.. బెదిరింపులతో చేసిన తప్పులు ఒప్పుకావనే నిజాన్ని వైసీపీనేత జోగి రమేశ్ గ్రహించాలి. కల్తీమద్యం కేసు ఏళ్లతరబడి విచారణ జరిగి.. అసలు వాస్తవాలు ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతోనే జోగి సీబీఐ విచారణ కోరుతున్నాడు.

**కల్తీమద్యం వెలుగుచూసిన వెంటనే చంద్రబాబు కఠిన చర్యలు తీసుకున్నారు.**

ములకలచెరువు, ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం ఘటన వెలుగుచూసిన వెంటనే కూటమిప్రభుత్వం శరవేగంగా స్పందించింది. వెంటనే విచారణకు ఆదేశించింది. టీడీపీ నాయకులు (గతంలో వైసీపీ వారే) ప్రమేయముందని తెలిసిన వెంటనే వారిపై పార్టీ నాయకత్వం సస్పెండ్ వేటు వేసింది. ఎక్సైజ్ సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు కల్తీమద్యం తయారీ కేంద్రాలపై దాడులు చేసి పలువురిని అరెస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కల్తీమద్యం ఘటనను సీరియస్ గా తీసుకుని సమగ్ర విచారణ నిమిత్తం నలుగురు ఐపీఎస్‌లతో సిట్ ఏర్పాటు చేశారు. కల్తీమద్యమనే మాట వినపడ్డా ఉపేక్షించనని, చర్యలు కఠినంగా ఉంటాయని తేల్చిచెప్పారు. ఈ విధంగా జగన్ తనహాయాంలో నామమాత్రంగా కూడా ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు.

**కల్తీమద్యమనే మహావృక్షానికి తల్లివేరు జగన్.. పిల్లవేర్లు, ప్రధాన కొమ్మలు వైసీపీనేతలు.**

రాష్ట్రంలో కల్తీ మద్యమనే మహావృక్షానికి తల్లి వేరు జగన్ అయితే.. ఆయనకు సహకరించిన పలువురు వైసీపీనేతలు, అధికారులు పిల్లవేర్లు.. ప్రధాన కొమ్మలు. ఏపీలో మొదలైన కల్తీమద్యం మూలాలు ఖండాలు దాటి ఆఫ్రికా వరకు చేర్చడంలో జగన్ క్రిమినల్ బ్రెయిన్ దే కీలక పాత్ర. ప్రజలు.. రాష్ట్రం.. దేశం గురించి జగన్ ఆలోచించడు. ఆయన ధ్యాసంతా అవినీతి, అక్రమ మార్గాల్లో డబ్బు సంపాదించడంపైనే ఉంటుంది. ఆ ఆలోచనలకు తోడు విపరీతమైన నేరప్రవృత్తి స్వభావంతో చట్టాలు, న్యాయస్థానాలంటే లెక్కలేనితనం. మితిమీరిన అహంకారం. ఇన్ని అవలక్షణాలున్న వాడిని నమ్మి ముఖ్యమంత్రిని చేసినందుకు ప్రజలు ఐదేళ్లపాటు నరకం అనుభవించారు. అమరావతి, పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకమై, రాష్ట్రమే పాతాళానికి పడిపోయింది. జగన్ విధ్వంసం.. వినాశనంతో సర్వం కోల్పోయిన రాష్ట్రానికి, ప్రజలకు చంద్రబాబు 15 నెలల్లోనే ఊపిరి పోశారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజంపై శ్రద్ధ ఉన్న వాళ్లే ఇలాంటి సేవలు చేస్తారు

## ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**పెన్ పవర్ చల్లపల్లి అక్టోబర్ 14**

స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక ఆధ్వర్యంలో 2500 మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ సమాజం పట్ల అవగాహన, శ్రద్ధ ఉన్న వాళ్ళు మాత్రమే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయగలరని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డ మండలం రామచంద్రాపురంలోని ఏ- కన్వెన్షనులో థాట్ వేవ్ కంప్యూటర్స్ అండ్ సొల్యూషన్స్ సంస్థ చైర్మన్ రమేష్ తూము (యూఎస్ఏ) కుమార్తె స్టాక్ ద రూమ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ తూము హన్సిక (యూఎస్ఏ) ఆధ్వర్యంలో 2,500 మంది కళాశాల విద్యార్థినులకు సాధికారక అవగాహన సదస్సు - ఆర్గానిక్ పాడ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మహిళా శక్తి గొప్పదన్నారు. ఐరన్ లేడి ఇందిరా గాంధీ, డైనమిక్ సీఎం జయలలిత, బెంగాల్ టైగర్ దీదీ మమతా బెనర్జీ ఇలా ఎందరో రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యత చాటి చెప్పారన్నారు. కొన్ని సంస్థలు రసాయనాల పూతతో తయారుచేసే శానిటరీ పాడ్స్ వినియోగంతో కాన్సర్ తరహా ప్రమాదకర వ్యాధుల బారిన మహిళలు పడుతున్న దశలో అవనిగడ్డ ఝాన్సీ లక్ష్మీభాయ్ తరహాలో హన్సిక ఈ సమస్య గుర్తించి ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వటం మంచి నిర్ణయం అన్నారు. చిన్న వయసులోనే సమాజం గురించి ఆలోచించి అమెరికా రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆకాంక్ష కలిగిన హన్సిక ఇదే స్ఫూర్తితో ఎదగాలని కోరారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చిన్న గ్రామం కే.కొత్తపాలెం నుంచి సాఫ్ట్ వేర్ రంగంలో అడుగుపెట్టి అమెరికా, విశాఖపట్నం, హైదరాబాద్, చల్లపల్లిల్లో యువతకు ఉపాధి కల్పిస్తున్న తూము రమేష్ తన కుమార్తె హన్సికను సైతం సేవా మార్గంలో నడపటం ముదావహం అన్నారు. ప్రస్తుత మార్కెట్లో లభిస్తున్న అనేక శానిటరీ పాడ్స్ వినియోగంతో గర్భాశయ క్యాన్సర్, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలకు మహిళలు గురవుతున్న దశలో మహిళల ఆరోగ్య సంరక్షణకు ఆర్గానిక్ పాడ్స్ ఇవ్వాలనే మంచి ఆలోచన చేసిన హన్సిక స్ఫూర్తి ప్రదాత అన్నారు. అమెరికా రాజకీయాల్లో అడుగు పెట్టాలనే ఆలోచనలో ఉన్న హన్సికను అభినందించారు. అమెరికా రాజకీయాల్లో రాణిస్తున్న తెలుగువారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. దాత, కార్యక్రమ నిర్వాహకురాలు హన్సిక తూము మాట్లాడుతూ అరవై మంది దాతల ద్వారా తొమ్మిది వేల అమెరికన్ డాలర్లు నిధులు సమీకరించి, యూఎస్ అంతటా 200లకు పైగా రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది కంపెనీలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పాడ్స్ వినియోగంతో ఎదురయ్యే సమస్యలు గుర్తించి, తమ స్వగ్రామం కే.కొత్తపాలెంకు పేరు తెచ్చేలా ఈ నియోజకవర్గంలోని 2,500మంది కళాశాల విద్యార్థినులకు ఆర్గానిక్ పాడ్స్ అందించినట్లు తెలిపారు. అనంతరం థాట్ వేవ్ సాఫ్ట్ వేర్ అండ్ సొల్యూషన్స్ చైర్మన్ తూము రమేష్, హన్సిక అతిధులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ మాతృమూర్తి, సినీనటి గీతా భాస్కర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్లపనేని కీర్తి, ఆలీవ్ మిఠాయి అధినేత ఆలీవ్ దొరరాజు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మన్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీమ్, అధ్యాపకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన జనసేన యువ నేత పరిస సాయి వినయ్ గౌడ్

**వేటపాలెం, పెన్ పవర్, అక్టోబర్ 14**

చీరాల నియోజకవర్గం చెందిన జనసేన పార్టీ యువ నాయకుడు పరిస సాయి వినయ్ గౌడ్ ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజబాబుని ఒంగోలు కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ జనసేన కార్యకర్తల్లో ఉత్తేజం నింపింది.



# పర్యావరణం మన బాధ్యత

## ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పుదాం

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 14**

నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో వెంచేసియున్నా శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకుని ఆలయంలో పూజా కార్యక్రమలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు. అనంతరం సత్తెనపల్లి రోడ్డులోని వ్యాపారస్తులను కలుసుకున్న ఎమ్మెల్యే. తదుపరి వ్యాపారస్తులకు వస్తు సేవల పన్ను తగ్గింపుపై అవగాహన కల్పిస్తూ, ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలను వివరించారు. అదే విధంగా ప్లాస్టిక్ రహిత నరసరావుపేటగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి వ్యాపారస్తుడు ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని అదేచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి, శానిటరీ మేస్త్రీలు, సిబ్బంది, టీడీపీ నాయకులు అంకమ్మ చౌదరి, క్రాంతి, చంద్రశేఖర్, గఫూర్, తులసి, రవి, బెల్లంకొండ బాజీ, రాముడు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారవర్గ ప్రతినిధులు మరియు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం అవసరం: ఉండవల్లి శ్రీనివాస్‌రావు, ద్రాక్షారపు సూరిబాబు




**చీరాల,పెన్ పవర్, అక్టోబర్ 14**

విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపి సమాజ మార్పుకు దోహదపడాలని బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ ఉండవల్లి శ్రీనివాస్‌రావు, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర నాయకుడు ద్రాక్షారపు సూరిబాబు యువతకు పిలుపునిచ్చారు. చీరాల ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో "బహుజన పాత్ర %--% సామాజిక బాధ్యత %--% రాజకీయ ప్రాధాన్యత" అనే అంశంపై రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం నుండి వచ్చిన ఉండవల్లి శ్రీనివాస్‌రావు, విజయవాడ నుండి వచ్చిన ద్రాక్షారపు సూరిబాబు అధ్యక్షత వహించగా, కోఆర్డినేటర్లుగా కాకినాడకు చెందిన సత్యకృష్ణ, తన్నీరు విజయ్ బాధ్యతలు నిర్వర్తించారు. సభకు అధ్యక్షతగా ఉటుకూరి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా చుండూరు వాసు, డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ రాజ్యాంగం, ప్రభుత్వ వ్యవస్థలపై సిద్ధాంతాత్మక మరియు ప్రాయోగిక అవగాహన పెంపు అవసరమని పేర్కొన్నారు. ఇతరుల సమస్యలను మనవిగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని యువతను కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె హరిహరరావు, మార్కాపురం వెంకటరామారావు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, బీజేపీ నాయకులు డాక్టర్ తాడివలస దేవరాజు, తడవర్తి రఘు, జనసేన నాయకులు గూడూరి శివప్రసాద్, చైతన్య మనో వికాస్ చైర్మన్ వెంకన్నబాబు, జనజాగృతి సభ్యులు రాధాకృష్ణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిటిక్స్ లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..



**కడప, అక్టోబరు 14, పెన్ పవర్:** ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల.మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి.రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు.వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

## 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

**విజయవాడ, అక్టోబరు 14, పెన్ పవర్:** విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కెలెటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్‌ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు.విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్ట్‌ల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కెలెటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతో విజయవాడ రైల్వేస్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

**విజయవాడ, అక్టోబరు 16, పెన్ పవర్:**
రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యాన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి..



సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

**విశాఖపట్టణం, అక్టోబరు 14, పెన్ పవర్:**
జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు.అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

విశాఖకు కాగ్నిజెంట్...

గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ. 1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ %xు% హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది," అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు %ూ×%, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం %xు% సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి. గూగుల్ , టీసీఎస్ వంటి కంపెనీలు డేటా సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాయి. సిఫీకి శంకుస్థాపన జరుగుతోంది. కాగ్నిజెంట్ విస్తరణతో పాటు, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి టైర్-1 నగరాల నుంచి టైర్-2లకు మొబిలిటీ పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు అంచనా. "ఈ పెట్టుబడి ప్రాంతీయ వృద్ధిని ఇంధనపోస్తుంది. విజయవాడ, తిరుపతిలో 22 లక్ష చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉన్నాయి," అని మంత్రి లోకేష్ ఇంతకు ముందే ప్రకటించారు. కాగ్నిజెంట్ %చీూాణాూ%-100లో భాగం. రవి కుమార్ 2023 జనవరి నుంచి సీఈఓగా బాధ్యతలు చూస్తున్నారు. ఈ పర్యటనతో ఆంధ్రప్రదేశ్ %xు% రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## 22 ఏ కిందకు ఎకరాల భూమి అమ్మకోలేరు..వాడుకోలేరు

**ఏలూరు, అక్టోబరు 14, పెన్ పవర్:** కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్‌ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# నితీష్, సాయి సుదర్శన్‌లకు రూ.లక్ష.. టెస్టుల్లో కూడా ఐపీఎల్ తరహాలో అవార్డులు





**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించి 2-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం (అక్టోబర్ 14) ముగిసిన ఈ మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో విండీస్ ను చిత్తు చిత్తుగా ఓడించింది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ లో పోరాడిన వెస్టిండీస్ కేవలం 121 పరుగుల టార్గెట్ ను మాత్రమే ఇండియా ముందు ఉంచగలిగింది. 121 పరుగుల టార్గెట్ ను ఇండియా మూడు వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసి గెలిచింది. ఈ మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో భాగంగా ఎవరెవరు ఏ అవార్డు గెల్చుకున్నారో ఇప్పుడు చూద్దాం..

**నితీష్ రెడ్డి - రూ.1 లక్ష - లాంగెస్ట్ సిక్స్ (89మీ సిక్స్):**
రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్ లో నితీష్ కుమార్ 89 మీటర్ల సిక్సర్ బాదాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన నితీష్.. ఓవరాల్ గా 54 బంతుల్లో 4 ఫోర్లు, రెండు సిక్సర్లతో 43 పరుగులు చేసి ఒక చక్కటి క్యామియో ఆడాడు.

**షాయ్ హోప్ - రూ. 1 లక్ష - బెస్ట్ వెస్టిండీస్ బ్యాటర్:**
రెండో టెస్టులో వెస్టిండీస్ ఓడిపోయినప్పటికీ వికెట్ కీపర్ బ్యాటర్ షాప్ హోప్ ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో 36 పరుగులు చేసి పర్వాలేదనిపించిన హోప్.. రెండో ఇన్నింగ్స్ లో 102 పరుగులు చేసి జట్టును ఇన్నింగ్స్ తేడాతో ఓడకుండా కాపాడాడు.

**యశస్వి జైస్వాల్ - రూ.1 లక్ష - గ్రేట్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్**
టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ గ్రేట్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో దాదాపు 70 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసిన జైశ్వాల్ 258 బంతుల్లో 175 పరుగులు చేసి దురదృష్టవశాత్తు రనౌట్ రూపంలో వెనుదిరిగాడు. జైశ్వాల్ ఇన్నింగ్స్ లో 22 ఫోర్లున్నాయి.

**సాయి సుదర్శన్ - రూ.1 లక్ష - క్యాచ్ ఆఫ్ ది మ్యాచ్**
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ ఆడుతున్నప్పుడు ఓపెనర్ కాంప్ బెల్ క్యాచ్ కు షార్ట్ లెగ్ లో సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. జడేజా బౌలింగ్ లో బలంగా స్వీప్ షాట్ ఆడిన ఈ విండీస్ ఓపెనర్.. సాయి సుదర్శన్ రెప్పపాటులో పట్టిన అద్భుతమైన క్యాచ్ కు వెనుదిరిగాడు.

**కుల్దీప్ యాదవ్ - రూ.1 లక్ష - మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్**
టీమిండియా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన స్పిన్ మాయాజాలంతో విండీస్ జట్టును తిప్పలు పెట్టాడు. తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్లు పడగొట్టిన కుల్దీప్.. రెండో ఇన్నింగ్స్ లో మూడు వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

**రవీంద్ర జడేజా - రూ.2.5 లక్షలు - మ్యాన్ ఆఫ్ ది సిరీస్**
సిరీస్ లో ఆల్ రౌండ్ షో తో ఆకట్టుకునే జడేజా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నాడు. ఈ సిరీస్ లో ఒకేసారి బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చిన జడేజా తొలి టెస్టులో సెంచరీ (104) చేసి అదరగొట్టాడు. రెండు టెస్టుల్లో బౌలింగ్ లోనూ రాణించి 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# హర్షిత్ రాణా ఎంపికపై మాజీ క్రికెటర్ విమర్శలు.. తీవ్రంగా స్పందించిన గంభీర్

**గంభీర్ కోసం ఎప్పుడూ తల ఊపే హర్షిత్ రాణాను ఎంపిక చేశారన్న క్రిస్ శ్రీకాంత్**
**ఇలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు అన్న గౌతమ్ గంభీర్**
**మెరిట్ ఆధారంగానే హర్షిత్ రాణాను ఎంపిక చేశామని స్పష్టీకరణ**



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్‌పై భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియా పర్యటనకు వన్డే జట్టుకు బౌలర్ హర్షిత్ రాణాను ఎంపిక చేయడంపై క్రిస్ శ్రీకాంత్ చేసిన విమర్శలను గంభీర్ ఖండించాడు.తన యూట్యూబ్ ఛానల్‌లో శ్రీకాంత్.... గంభీర్ కోసం ఎప్పుడూ తల ఊపే హర్షిత్ రాణాను ఈ పర్యటనకు ఎంపిక చేశారని పేర్కొన్నాడు. శ్రీకాంత్ వ్యాఖ్యలపై గంభీర్ తీవ్రంగా స్పందించాడు.ఈ వ్యాఖ్యలను గంభీర్ తప్పుబడుతూ, ఇది సిగ్గుచేటని, సొంత యూట్యూబ్ ఛానల్ కోసం 23 ఏళ్ల క్రికెటర్‌ను విమర్శించడం సరికాదని మండిపడ్డాడు. ఇది అన్యాయమని అన్నాడు. హర్షిత్ రాణాను మెరిట్ ఆధారంగానే జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు స్పష్టం చేశాడు.హర్షిత్ రాణా తండ్రి సెలక్షన్ కమిటీలో లేరని, ఆయన మాజీ క్రికెటర్ కాదని, ఎన్‌ఆర్‌ఐ కూడా కాదని గంభీర్ తెలిపాడు. హర్షిత్ తన సామర్థ్యంతో క్రికెట్ ఆడుతున్నాడని, అలాగే కొనసాగుతాడని భరోసా ఇచ్చాడు. వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరికాదని గంభీర్ సూచించాడు.హర్షిత్ రాణా పది మ్యాచ్‌లలో 19 వికెట్లు తీశాడని గంభీర్ గుర్తు చేశాడు. ఆ నైపుణ్యం కూడా సరిపోదని అనుకుంటే సెలక్షన్ కమిటీ అతడిని తప్పిస్తుందని అన్నాడు. సామర్థ్యం ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేయడానికి సెలక్టర్లు ఉన్నారని పేర్కొన్నాడు. 23 ఏళ్ల క్రికెటర్ గురించి ఏది పడితే అది మాట్లాడితే అతని మనస్సుపై ప్రభావం పడుతుందనే విషయాన్ని గుర్తించాలని గంభీర్ హితవు పలికాడు.

# నేను ఫిట్‌గానే ఉన్నా.. మీరే నన్ను పట్టించుకోలేదు: సెలక్టర్లపై షమీ విమర్శలు





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ ఆస్ట్రేలియాతో జరగనున్న వైట్ బాల్ సిరీస్ లో చోటు దక్కించుకోలేకపోయాడు. అక్టోబర్ 4న ప్రకటించిన ఈ స్క్వాడ్ లో షమీని కనీసం పరిగణించలేనట్టు సమాచారం. షమీని ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి పూర్తిగా పక్కన పెట్టిన సెలక్టర్లు ఇకపై వన్డేల్లోనూ చెక్ పెట్టబోతున్నట్టు పరోక్షంగా హింట్ ఇచ్చేశారు. మూడు ఫార్మాట్ లలో చోటు దక్కించుకోలేకపోతున్న ఈ స్టార్ పేసర్ తన అసహనాన్ని వ్యక్తం చేస్తున్నాడు. తనని ఎందుకు జట్టులో తీసుకోవట్లేదో పరోక్షంగా సెలక్టర్లకు ప్రశ్నించాడు. తాను ఫిట్ గా ఉన్నానని చెబుతూ భారత జట్టు యాజమాన్యంపై విమర్శలు గుప్పించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీకి సిద్ధమవుతున్న షమీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియో ఒకటి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు. అలాగే తాను ఫిట్ గా ఉన్నానని జిమ్ లో వ్యాయామం చేస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. తనను జట్టు నుంచి తప్పించిన సెలక్టర్లపై విమర్శలు చేస్తూ షమీ ఇలా అన్నాడు.." భారత జట్టు సెలక్టర్లు నా ఫిట్‌నెస్ గురించి నాతో కమ్యూనికేట్ చేయలేదు. నా ఫిట్‌నెస్ గురించి వారికి తెలియజేసేది నేను కాదు. వారు నన్ను అడగాలి. నేను నాలుగు రోజుల క్రికెట్ ఆడగలిగితే, 50 ఓవర్ల వన్డే మ్యాచ్ ఎందుకు ఆడకూడదు? నేను ఫిట్‌గా లేకుంటే నేషనల్ క్రికెట్ అకాడమీలో ఉండేవాడిని కానీ రంజీ ట్రోఫీకి ఎందుకు సిద్ధమవుతాను". అని షమీ చెప్పుకొచ్చాడు. వెస్టిండీస్ తో ముగిసిన టెస్ట్ సిరీస్ లో షమీకి చోటు దక్కలేదు. షమీని ఎంపిక చేయకపోవడంపై అగార్కర్ మాట్లాడాడు." షమీ గురించి నాకు ఎలాంటి అప్‌డేట్ లేదు. అతను దులీప్ ట్రోఫీలో ఆడాడు. కానీ గత రెండు-మూడు సంవత్సరాలలో పెద్దగా క్రికెట్ ఆడలేదు. షమీ రంజీ ట్రోఫీలో బెంగాల్ తరపున ఒకటే మ్యాచ్.. దులీప్ ట్రోఫీలో ఒక మ్యాచ్ ఆడాడని నేను అనుకుంటున్నాను. అతను ఎలాంటి ప్లేయర్ అనే విషయం మాకు తెలుసు. అతను ఎక్కువ క్రికెట్ ఆడాలి". అని అగార్కర్ అన్నాడు. అయితే షమీ మాత్రం తనను సంప్రదించలేదని నిరాశ వ్యక్తం చేశాడు. వాస్తవానికి ఐపీఎల్ లో ఘోరంగా విఫలం కావడం షమీ కెరీర్ పై ప్రతికూల ప్రభావం చూపించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున 9 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అప్పటికే ఫిట్‌నెస్, ఫామ్ తో ఇబ్బందిపడిన షమీకి ఇంగ్లాండ్ తో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు చోటు దక్కలేదు. ఆ తర్వాత ఆస్ట్రేలియా ఏ సిరీస్ లోనూ ఇండియా ఏ జట్టులో స్థానం దక్కలేదు. ఇటీవలే ముగిసిన దులీప్ ట్రోఫీలోనూ కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకొని నిరాశపరిచాడు. ఓవరాల్ గా షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్టుగానే కనిపిస్తుంది. ఫామ్ లో లేని షమీని తీసుకొచ్చి ఆడించే సాహసం టీమిండియా సెలక్టర్లు చేయకపోవచ్చనే వార్తలు వస్తున్నాయి.

# ట్రెడిషనల్ లుక్‌లో అనసూయా అందాల ఆభరణం

యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి, ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసుకుంటున్న అనసూయా భరద్వాజ్ ఎప్పటికప్పుడు ఫ్యాషన్ లుక్స్‌తో ఆకట్టుకుంటూనే ఉంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన సిల్క్ చెక్స్ శారీ ఫోటోలు సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నేవీ బ్లూ బ్లౌజ్, రెడ్ అండ్ యెల్లో చెక్స్ కలయికతో కూడిన శారీతో క్లాసీ లుక్‌లో మెరిసిన అనసూయ, ట్రెడిషనల్ జ్యూవెలరీతో మొత్తం లుక్‌ని హైలెట్ చేశారు.ఆమె హేర్ స్టైల్, జువెలరీ, మేకప్ కలిసి ఆమె లుక్‌కి ప్రత్యేకమైన గ్లామర్ ను తీసుకొచ్చాయి. మూడ్ అన్‌స్టాపబుల్ అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంది. ఆ ఫోటోలలో కనిపించిన నేచురల్ స్మైల్, పోజ్, అట్టిట్యూడ్ అన్నీ కలిపి ఒక స్టైలిష్ వైబ్‌ను రిఫ్లెక్ట్ చేస్తున్నాయి.కెరీర్ పరంగా చూస్తే, అనసూయ తన జర్నీని టెలివిజన్ యాంకర్‌గా ప్రారంభించింది. "జబర్దస్త్", "ఢీ" వంటి షోలతో బుల్లితెర ప్రేక్షకుల మన్ననలు పొందింది. తరువాత ఆమె సినిమా రంగంలో అడుగుపెట్టి రంగస్థలం, పుష్ప: ది రైజ్ వంటి సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించి వెర్సటైల్ యాక్ట్రెస్‌గా నిరూపించుకుంది. ఇక ఇప్పుడు ఓటీటీ, సినిమాలు, ఈవెంట్స్ ఎక్కడైనా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది.పాజిటివ్ రోల్స్‌తో పాటు గ్రే షేడ్స్‌లోనూ తన నటనతో దృష్టిని ఆకర్షించింది. తన ప్రతి పాత్రను డిఫరెంట్‌గా మలచుకునే అనసూయ, స్క్రీన్‌పై కూడా, స్క్రీన్ వెలుపల కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్‌ను కొనసాగిస్తోంది. మొత్తం మీద ఈ ట్రెడిషనల్ సారీ లుక్‌లో అనసూయ చూపించిన కాన్ఫిడెన్స్, గ్రేస్ సోషల్ మీడియాలో మరలా చర్చనీయాంశమైంది. ఏ లుక్ అయినా తనదైన స్టైల్లో హైలెట్ చేస్తారు అని ఎక్కువమంది పాజిటివ్ గా స్పందిస్తున్నారు.








Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com